# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే...

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్



జగిత్యాల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి మధుసూదన్ హెచ్చరించారు శనివారం ఆర్డీవో ఛాంబర్ లో వృద్ధుల నిరాధరణ కేసులను విచారించారు జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజవ్వ గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ కు చెందిన శేకుట గంగన్న రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి కొడిమ్యాల మండలం పూడూర్ కు చెందిన బేతేల్లి వసంత ల కొడుకులు కోడళ్ళు కూతుర్లను ఆర్డీవో విచారించారు వయో వృద్ధుల తరపున సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు ఈ విచారణల్లో ఏవో రవికాంత్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ అధికారులు పి హన్మంత్ రెడ్డి వెల్ముల ప్రకాష్ రావు ఎఫ్ఆర్ఓ కొండయ్య సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణార్చన తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్థంతి వేడుకలు

కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ తరుపున నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మి నారాయణ మాజీ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ మడవేణి నరేష్ కౌన్సిలర్ పెండం గణేష్ ఇందూరి సత్యం జిల్లా నాయకులు సూదవేణి మహేష్ తిరుమల వాసు చందు భారతీయ జనతా యువమోర్చా నాయకులు రాగంశెట్టి సాయి కంతం శ్రీను భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...





కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా మెట్ పల్లి కోరుట్ల పట్టణాల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు పుష్పమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహానుభావుడని అణగారిన వర్గాలకు పేదలకు బలహీన వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు రావాలంటే సమాజం ఎలా ముందుకు సాగాలన్న దానిపై అద్భుత దారిని చూపిన దార్శనికుడని కొనియాడారు తెలంగాణలోని ప్రతి పల్లె ప్రతి పట్టణంలో అంబేద్కర్ ఆలోచనలు ఆయన చూపిన మార్గం యువతలో స్ఫూర్తిని నింపడం మనందరి బాధ్యత అని అన్నారు న్యాయం సమానత్వం స్వేచ్ఛ సోదరభావం ఆయన ప్రమాణించిన ఈ విలువలు నేటికీ మార్గదర్శమన్నారు అలాగే అంబేద్కర్ సిద్ధాంతాలే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని పేదల కోస పల్లె ప్రజల కోసం విద్యావంతమైన సమాజం కోసం ప్రతి రోజు కట్టుబడి పని చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు నాయకులు పాల్గొని అంబేద్కర్ తత్వాన్ని స్మరించుకున్నారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...**

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జువ్వాడి నర్సింగరావు**





మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మెట్ పల్లి పట్టణంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు భారతదేశంలో రక్షణ కల్పించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బలహీన వర్గాల రిజర్వేషన్ కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది పేద వర్గాలు కొంతమేర అభ్యున్నతి సాధించారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పండే అంబేద్కర్ లాంటి మేధావి భారత దేశంలో పుట్టడం గర్వకారణం అని అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన యోధులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత జాతి ఉన్నంతకాలం అంబేద్కర్ ను గౌరవించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్ల ను రద్దు పరచి సిసి రోడ్లను నిర్మించండి...

**పబ్లిక్ హెల్త్ ఈఈకి లేఖ రాసిన 35 వార్డు మాజీ కౌన్సిలర్ హోనుమాండ్ల జయశ్రీ**

జగిత్యాల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో టుఫీడ్ నిధులతో తహసిల్ చౌరస్తా నుండి టవర్ టవర్ నుండి గంజి చౌరస్తా వరకు రోటరీ పార్క్ పక్క సందిలో రామ్ బజార్ నుండి 50 రోడ్డును కలిపే రోడ్డుకు భిటి రోడ్డుకు ప్రపోజల్ చేసి టెండర్లు పెట్టారని తెలియగానే వెనువెంటనే జిల్లా కలెక్టర్కు ఇట్టి రోడ్లను రద్దు పరిచి బీటీ రోడ్ల స్థానంలో సిసి రోడ్లు వేయాలని తేదీ 21 6 2025న దరఖాస్తు చేయడం జరిగింది తిరిగి తేదీ 28 7 2025న 21 11 2025న కూడా దరఖాస్తు ఇవ్వడం జరిగింది ఒక సందర్భంలో డిఈ వరుణ్ ని ఇట్టి రోడ్ల గురించి రోడ్లమీద గతంలో లడ్డు కాజా చౌరస్తా నుండి టవర్ లడ్డు కాజా చౌరస్తా నుండి మంచినీళ్ల భావి వరకు బీటీ రోడ్లు వేసి రెండు సంవత్సరాలు అయింది మొత్తం రోడ్లు చెడిపోయి దానిలో ప్యాచ్ లు కూడా వేసే పరిస్థితి లేకుండా పోయింది .



# భూ పరి రక్షణ కే వరాహ రూపం...

## బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) రాక్షసుల నుండి భూమిని సర్వ సృష్టిని రక్షించడానికే శ్రీమహావిష్ణువు వరాహ రూపం ధరించారని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్న శ్రీ విష్ణు మహాపురాణ సప్తాహం రెండవ రోజు శుక్రవారం వైభవంగా జరిగింది సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ మాధురి దంపతులు కోశాధికారి రేగుంట రాజారాం విజయ దంపతులు గురు వందనం చేశారు భూమిని కాపాడడానికే వరాహ అవతారం కాబట్టి భూవరాహస్వామి అని భూమిపై ధర్మ బద్ధంగా యజ్ఞ యాగాదులు కొనసాగేలా చేశారు కాబట్టి యజ్ఞవరాహస్వామి అని స్వామి నామ ఔచిత్యాన్ని మహేశ్వరశర్మ పేర్కొన్నారు బ్రహ్మ సృష్టిలో భాగంగా మొదట సనక సనందాదులు నలుగురిని తన పుత్రులుగా సృష్టించారని పేర్కొన్నారు అలాగే వేదాలను ఋషులను ధర్మపాలన కోసం సృష్టి మొత్తాన్ని బ్రహ్మ సృష్టించారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంచాల జగన్ పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ నిర్వాహకులు మంచాల రాజలింగం రాచమడుగు శ్రీనివాసరావు బోగ శ్రీధర్ చిదురాల నారాయణ వనపర్తి చంద్రం వొటారి చిన్న రాజన్న గంప శివకుమార్ కంటాల రవీందర్ గుండేటి మహర్షి సూర్యకాంత్ ఎలిమెల్ల రాంనారాయణ అల్లాడి ప్రవీణ్ ఎనుగందుల శ్రీనివాస్ చక్కరి అశోక్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు...



మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం విలేఖరి) స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ రచయిత ప్రముఖ న్యాయవాది బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా విద్య ఉద్యోగ రాజకీయంలో రిజర్వేషన్ల ద్వారా పొంది ప్రస్తుతం లబ్ధి పొందుతున్నారని కొనియాడారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం నాగరాజు ముస్లిం సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ వకీల్ కాకతీయ లా కాలేజ్ విద్యార్థి ఇంతియాజ్ మేడిపల్లి గ్రామపంచాయతీ మాజీ సభ్యులు పుప్పాల శంకర్ సీనియర్ రైతు నాయకులు మాసం సత్యనారాయణ చింతలపేట యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముక్కెర మల్లేష్ యాదవ్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దీన్ పాషా భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దీన్ పాషా అన్నారు శనివారం మెట్ పల్లి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందన్నారు ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమన్నారు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందన్నారు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయన్నారు ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు



# ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వర్తించాలి...

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) భీమారం మండలంలో పీఓల కు నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ట్రైనింగ్‌లో పాల్గొన్న పీఓలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు మార్గదర్శకాలు అందించారు ఎన్నికల ప్రక్రియను పూర్తి స్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత పీఓలకు ఉందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి కె రాము ఎంపిడివో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు





# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...



జగిత్యాల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ టీబీసీ జేఏసి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు శనివారం ఆయా సంఘాల కార్యాలయాల్లో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి హరి అశోక్ కుమార్ నివాళులర్పించారు అనంతరం అయన మాట్లాడుతూ రాజ్యాంగం రక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు అంబేద్కర్ మహనీయుని స్ఫూర్తి తో బిసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని ˉ సిటిజన్స్ పెన్షనర్స్ టీబిసీ జేఏసీ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం ప్రకాష్ రావు హన్మంత్ రెడ్డి అశోక్ రావు మానాల కిషన్ ఎండి యాకుబ్ కట్ట గంగాదర్ శ్రీమంజరి జలజ లక్ష్మి పద్మ తదితరులు పాల్గొన్నారు

# ఆరట్టు ఉత్సవం... ఆధ్యాత్మిక తీర్థం...

కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పవిత్రమైన శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఆరట్టు పూజ మహోత్సవంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు ఆరట్టు ఉత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి వద్ద కోరివెల్లిన సంకల్పాలు సఫలం కావాలని ప్రార్థించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆలయ అభివృద్ధి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు అయ్యప్ప ఆలయ సేవా సమితి సభ్యులు అయ్యప్ప దీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కుత్బుల్లాపూర్,(వుదయం ప్రతినిధి),

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ బి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆకర్షితులై మహమ్మద్ హనీఫ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆదే విధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధిలో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు నవీన్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, ప్రశాంత్ కుమార్, మహమ్మద్ జైబుయిన్, విష్ణు వర్ధన్, ఎల్లయ్య, రాములు, వెంకటయ్య, మధుసూదన్ గౌడ్, ప్రభావతి, వెంకటమ్మ , హోలీ బేగం, నాగరాణి, అరుణ, లావణ్య, రాణి, పద్మమ్మ, యాదమ్మ, వనిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



- సిపిఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

కుత్బుల్లాపూర్, (వుదయం ప్రతినిధి)

,బాచుపల్లి మండల పరిధిలోని గ్రంథాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల తహసీల్దార్ టి.వాణిరెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో దాదాపు రెండున్నర లక్షల మంది జనాభా నివసిస్తున్నారని అందులో చదువుకున్న వారే అధికం అని,కానీ ఇక్కడ గ్రంథాలయం లేకపోవడం చాలా బాధ కారం అని అన్నారు. వెంటనే గ్రంథాలయం ఏర్పాటు చేయాలనీ గతంలో గ్రంథాలయం ఏర్పాటుకు కోసం ఒక రోజు దీక్ష చేశామని ఒక వేళ వెంటనే గ్రంథాలయం ఏర్పాటు చెకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ సభ్యుల సేవా కార్యక్రమాలు

మేడిపల్లి వుదయం ప్రతినిధి;

మేడిపల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శనివారం యూనియన్ బ్యాంకు మాజీ అధ్యక్షులు ఎన్ వి సత్యనారాయణ వర్ధంతి ని పురస్కరించుకొని,ఆయన స్మరణార్థం యూనియన్ బ్యాంక్ యూనియన్ సభ్యులు కరుణాకర్, మురళి పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లను బహుకరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు

**ఎల్ సత్యప్రసాద్ మాట్లాడుతూ....**

విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారికి ఉపయోగపడే విధంగా ప్లేట్లను అందజేయడం ద్వారా యూనియన్ సభ్యులు తమ సామాజిక బాధ్యతను ప్రతిబింబించారన్నారు, వారి ఈ సేవా కార్యక్రమం పాఠశాలలో మంచి సందేశాన్ని ప్రసారం చేసిందని కొనియాడారు,అనంతరం బోధనా సిబ్బంది, విద్యార్థులు యూనియన్ బ్యాంక్



ప్రతినిధుల సేవా భావాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. సమాజం పట్ల తమ బాధ్యతను నిలబెట్టుకునే ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శప్రాయమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.

# భారతరత్న బి అర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



కుత్బుల్లాపూర్, (వుదయం ప్రతినిధి);

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జి హెచ్ ఎం సి నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు. ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన మహనీయుడు అని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అసమానతలు లేని సమాజం కోసం వారు చేసిన పోరాటం మరువలేనిదని, వారి స్ఫూర్తి ప్రస్తుత భవిష్యత్ తరాలకు అందించేలా కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బి అర్ అంబేద్కర్ పేరు పెట్టి 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పారని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ షకీల్, బిఅర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, భిక్షపతి, జలగం చంద్రయ్య, రామనర్సయ్య, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బస్తాల టోకెన్ల వద్ద గందరగోళం



- ధర్మారావుపేట రైతు వేదిక కార్యాలయం వద్ద తోపులాటలు.
- పంటలకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేయాలి రైతుల డిమాండ్

ఖానాపురం, (వుదయం ప్రతినిధి):

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని రైతులు మహిళలు వృద్ధులు వికలాంగులు యూరియా బస్తాల టోకెన్ల కోసం రైతు వేదిక కార్యాలయం వద్ద రైతులు మహిళా రైతులు ఆగమాగం అవుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు మహిళా రైతులు వృధా రైతులు వికలాంగుల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ యాసంగి పంటలకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించడం తగదని తక్షణమే యాసంగి పంటలకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని గ్రామ రైతులు ప్రభుత్వాన్ని కోరుతూ వర్షాకాలంలో యూరియా కోసం పడ్డదిప్పలను యాసం సీజన్లో పడకుండా రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం సప్లై చేయాలని అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రైతులు తెలిపారు.

## లెదర్ పార్క్ నిర్మాణానికి

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ చూపాలి


- మేకల రాజా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు

మధిర,(వుదయం ప్రతినిధి);



మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఇరవై మూడేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం మధిర మండలం మడుపల్లిలో ప్రతిపాదించిన లెదర్‌పార్క్ నేతల హామీలకే పరిమితమైంది తప్ప లెదర్ పార్కు నిర్మాణం జరగలేదని ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లెదర్ పార్క్ నిర్మాణం కోసం కేటాయించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002లో లెదర్ పార్క్ కు మడుపల్లిలో సర్వేనెంబర్ 701లో 26ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని సర్వే అనంతరం 2003లో ప్రభుత్వం లీడ్‌క్యాప్ వారికి ఆ స్థలాన్ని అప్పగిస్తూ అప్పటి కలెక్టర్ అరవింద్‌కుమార్ జీవో జారీ చేశారని తెలిపారు.ఈ పార్కు నిర్మాణం జరిగితే జిల్లా వ్యాప్తంగా చర్మకారులకు ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ పార్కు నిర్మాణంపై శ్రద్ధ చూపట్లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దళితులకు ప్రయోజనం చేకూర్చే ఈ లెదర్‌పార్క్ గురించి ఆలోచన చేయాలన్నారు.ఎన్నో ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా చెప్పుల పరిశ్రమ మాత్రం ఏర్పాటు కాలేదని కనీసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా లెదర్ పార్కు నిర్మాణం చేపట్టాలన్నారు.133 మందితో ఏర్పాటైన సొసైటీ సభ్యుల్లో ఇప్పటికే కొంతమంది మరణించారని వెంటనే లెదర్ పార్క్ నిర్మాణం చేయపట్టాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే 26 ఎకరాల భూమిలో కొంత భూమి ఆక్రమణలపాలైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలకు గురవుతున్న లెదర్ పార్కు స్థలాన్ని సర్వే చేసి కాపాడాలని అలాగే లెదర్ పార్క్ నిర్మించి ఈ ప్రాంత చర్మకారులకు ఉపాధి కల్పించాలని మేకల రాజ కోరారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలపై ర్యాండమలైజేషన్



మహబూబ్ నగర్ ,( వుదయం ప్రతినిధి);

రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి దేవరకద్ర,చిన్న చింతకుంట,కౌకుంట్ల,కోయిల్ కొండ, మిడ్జిల్, హన్వాడ మండలాల కు సంబంధించి రెండవ దశ ర్యాండమైజేషన్ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐ.ఎ.ఎస్ సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సకాలంలో నియామక ఉత్తర్వులు అందేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అంతరాయాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెండవ దశ ఎన్నికలు జరిగే మండలాల్లోనీ 151 జి.పి లు,1334 వార్డులకు కలిపి 20 శాతం రిజర్వ్ సిబ్బందితో కలిపి 1601 పిఓలకు, 1902 ఓపిఓలకు, మొత్తం 3503 మందికి రాష్ట్ర ఎన్నికల సంఘం టి.పోల్ పోర్టల్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆమెవివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ.నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి రూరల్

# పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమీషనర్



పెద్దపల్లి,(వుదయం ప్రతినిధి) ;

ఇటీవల నూతనంగా ప్రారంభించిన టువంటి పెద్ద పెల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు (క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు, అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## ప్రపంచ మేధావి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహనీయుడికి ఘనమైన నివాళులు

గజ్వేల్, (వుదయం ప్రతినిధి);

గజ్వేల్అంబేద్కర్ సర్కిల్ లో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి చిప్పల యాదగిరి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి మాటల్లాడుతూ కేవలం రాజ్యాంగ నిర్మాతగా, రిజర్వేషన్లు ప్రసాదించిన మహనీయుడిగానే కీర్తిస్తూ చాలా మంది ఆయన అధ్యయన ఆశయలోతును పాక్షికంగా అర్థం చేసుకుంటున్నారు. భూమి జాతీయాకరణ జరగాలని, పరిశ్రమల్లో కార్మికులకు యాజమాన్య వాటా దక్కాలని, సామ్రాజ్యవాదం, ఫాసిజం, ఆహార సమస్యలు, రూపాయి సమస్య మనుస్మృతి విషమ షరతులతో దేశంలో మెజారిటీ ప్రజలు వేలాది ఏండ్లుగా అనుభవిస్తున్న దుర్భర స్థితిగతులు తొలగాలని కోరుకున్నారు అంబేద్కర్ నూటికి 70శాతం మంది రెక్కలకష్టంపై జీవిస్తున్న వ్యవసాయ కూలీలు అదనపు విలువ పొందలేరనీ, కనీస జీవన వనరులు కూడా పొందలేరనీ, స్థూల జాతీయోత్పత్తి పెరగకపోవడానికి ఇదే ప్రధాన కారణమనీ ఆయన విశ్లేషించారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించడం, భూమి వంశపారంపర్యం కావడంవల్లనే దేశం పురోగతి సాధించలేక పోయిందని రాజ్యాంగం కేవలం ఓటు హక్కులోనే సమానత్వాన్ని సిద్ధించింది. ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాలను పీడితులు పోరాడి సాధించు కోవాలన్నారు. ఆస్తి జాతీయం కాకుండా ఆర్థిక అంతరాలు తొలగిపోవనీ, కుల నిర్మూలన జరగకుండా సామాజిక అణిచివేత అంతం కాదనీ శ్రామికవర్గ ఐక్యతకు కట్టుబడాలి. అదే అంబేద్కర్ నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ సంగం సీనియర్ నాయకులు అటుకూరి రాములు, కిష్టయ్య, కృష్ణ,జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్,ఎం ఆ ర్ పి స్ సీనియర్ నాయకులు పొన్నాల కుమార్, మైసా రాములు, మాల మహానాడు రాష్ట్రా యువజన అధ్యక్షులు నిరుడి స్వామీ మరియు నాయకులు ఎల్లయ్య, సత్యనారాయణ, స్వామీ. బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ

# పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

- ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ వర్తిస్తుంది.
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

నారాయణపేట టౌన్,(వుదయం ప్రతినిధి);



నారాయణపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు డిసెంబర్ 18 వరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు.అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని ఆమె సూచించారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# కొమురవెల్లి మల్లన కళ్యాణ ఏర్పాట్లు ప్రారంభం



- జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, (వుదయం ప్రతినిధి);

కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి కళ్యాణం ఈ నెల 14 వ తేదీన జరుగుతున్నందున కళ్యాణ ఏర్పాట్లు మరియు కళ్యాణం మొదలు కోని వచ్చే ఉగాది వరకు జరిగే జాతర ముందస్తు ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వామి వారి కళ్యాణం జరిగే తోటబవి ప్రాంతంలో చుట్టు బారి కేడ్లు, వీఐపి గ్యాలరీ, మీడియా గ్యాలరీ, సామాన్య భక్తులు తిలకించేలా తగిన ఏర్పాట్లు చెయ్యాలనీ అర్ అండ్ బి అధికారులను, కళ్యాణ మహోత్సవానికి అంగరంగ వైభవంగా డెకరేషన్ చెయ్యాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, భక్తులందరికీ సరిపోయే విధంగా స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మించడం కోసం ప్రపోజల్ తయారీ చేసి యుద్ధ ప్రాతిపదకన నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.చెత్త సేకరణ ఎక్కడ కూడా చెత్త చెదారం లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, దేవాలయ వర్కర్లు, పంచాయతీ వర్కర్, కాంట్రాక్టర్ వర్కర్లను ఆదేశించారు. పారిశుధ్య కార్మికుల పనితీరును పర్యవేక్షణ చేయడానికి సూపర్ వైజర్ లను పెట్టాలని ఎంపిడిఓ ను ఆదేశించారు.బస్టాండ్ ఆవరణ మొత్తం చెత్తా చెదారం లేకుండా శుభ్రం చెయ్యాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. బస్టాండ్ లో మెయింటెన్ చేసేందుకు ఆర్టీసీ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. గుట్ట పైన కొత్తగా నిర్మాణంలో ఉన్న అతిథి గృహాలను యుద్ధ ప్రాతిపదకన పూర్తి చెయ్యాలని విద్యుత్, మిషన్ భగీరథ, సి సి రోడ్ ప్రతిదీ కూడా కళ్యాణం లోపు నిర్మించాలని కాంట్రాక్టర్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆలయ ఈ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, అర్ అండ్ బి అధికారులు, తహసిల్దార్, ఎంపిడిఓ, తదితరులు ఉన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



కవాతులో పాల్గొన్న ఏసీపీ ప్రకాష్, పోలీస్ అధికారులు

- మంచిర్యాల ఏసీపీ ప్రకాష్

లక్షెట్టిపేట, (వుదయం ప్రతినిధి):

జరగబోయే పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ ప్రకాష్ అన్నారు. శనివారం పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాష్ మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు తమ ఓటును స్వేచ్ఛగా తమకు నచ్చిన అభ్యర్థికి వేసుకోవచ్చు అన్నారు. ప్రజల్లో భయం పోగొట్టి ధైర్యాన్ని నింపెందుకే ఈ కవాతు నిర్వహించామని ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్, జన్నారం ఎస్సై అనూష, దండేపల్లి ఎస్సై తైసీనుద్దీన్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ

# పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ

మహబూబ్ నగర్ , ( వుదయం ప్రతినిధి);

మహబూబ్ నగర్ జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లా అంతట గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం



ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# వాహనాల తనిఖీలు చేసిన ఎస్ఐ కృష్ణదేవ

ఊర్కొండ:వుదయం ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మండల కేంద్రం వద్ద గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఎన్నికల నిబంధ నలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎన్నికల కోడ్ దృష్ట ఎవరు కూడా రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లడం, మద్యం తరలించడం,ఓటర్లను ప్రలోభాలు పెట్టడం అలా చేస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్ సి సి తో ఉద్యోగ అవకాశాల అంశంపై అవగాహన




హనుమకొండ, డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) :స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో "ఎన్ సి సి ద్వారా ఉద్యోగ అవకాశాలు" అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈ విద్యా సంవత్సరం లో కొత్తగా ఎన్ సి సి లో చేరిన విద్యార్థులకు సీనియర్ క్యాడెట్స్ అభినందనలు తెలుపుతూ స్వాగతించారు. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఎన్ సి సి క్యాడెట్స్ భవిష్యత్తు వారికి ఉద్యోగ సముపార్జన కి ఎలా ఉపయోగపడుతోందని, ఎన్ సి సి ద్వారా ఆర్మీ లోకి ఎలా వెళ్లొచ్చు మొదలైన విషయాల పై చాలా విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రీ ఆర్డిసి క్యాంప్ కు ఎంపికైన తమ కళాశాల క్యాడెట్స్ కు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సుహాసిని ఎన్ సి సి కేర్ టేకర్ ఆఫీసర్ డా. సువర్ణ, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, అధ్యాపక బృందం శ్రీమతి పిడి సుజాత, డా. పద్మ, డా. మాధవి కళాశాల ఎన్ సి సి క్యాడెట్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పులిగిండాల ప్రకృతి విహార యాత్రలో ఎర్రగుంట విద్యార్థులు




అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 6 :( వుదయం ప్రతినిధి )పర్యావరణ పరిరక్షణ పట్ల మరింత అవగాహనకు, అడవులు మరియు చెట్ల గురించి తెలుసుకొనుటకు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంట విద్యార్థులు తల్లాడ రక్షిత అటవీ ప్రాంతములోని పులిగిండాల పర్యావరణ విహార ప్రాంతాన్ని సందర్శించారు. సత్తుపల్లి డివిజన్ అసిస్టెంట్ రేంజ్ ఆఫీసర్ సురేష్ కుమార్ వారి సిబ్బంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అడవుల ఆవశ్యకతను, పర్యావరణ పరిరక్షణలో రక్షిత అటవీ ప్రాధాన్యతను తెలియజేశారు. వృక్షాలు లేకుంటే నేల ఎలా కోతకు గురవుతుందో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ ప్రాంతములో సుమారు 200 రకాల పక్షి జాతులు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పుష్పం తంగేడు, పక్షి పాలపిట్టలు అధికంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల ఇతర సిబ్బంది కలిసి మొత్తం 153 మంది ఈ ప్రకృతి విహార యాత్రలో భాగంగా పులిగుండాలను సందర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు శాంత కుమారి, రాజ్యలక్ష్మి , బి. వెంకటేశ్వర రావు, బాబూరావు, సునంద రెడ్డి, బాలు, జయరాం, మోతిలాల్, సుశీల, పద్మ, ప్రమీల రాణి, ప్రసాద్, శిరీష, బోధనేతర సిబ్బంది మీరా సాహెబ్, శ్రీనివాస్, ఖాసిం, సులోచన , అబేద, షాహిన, షాకీర్, ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ సమతుల్యతకు ఒక ప్రాంతములో 33% అడవులు ఉండాలని విద్యార్థులు గుర్తు చేసుకున్నారు.

# తహసిల్దార్ కి తీర్మాన కాపీని అందజేసిన గ్రామ పాలన అధికారులు



డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి)మధిర మండలం తహసీల్దార్ కార్యాలయం నందు జీపీవో గ్రామ పాలన అధికారుల రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని తహసీల్దార్ రాంబాబు కి తీర్మాన కాపీను అందచేయడం జరిగింది. మధిర మండల జీపీవో అధ్యక్షులుగా షేక్ బాజీ సైదు, ఉపాధ్యక్షులుగా కె ప్రభాకర్ రావు ,ప్రధాన కార్యదర్శిగా బి శ్రీనివాసరావు,కోశాధికారి గా వెంకట్రావమ్మ, మహిళా అధ్యక్షురాలుగా వైరంజిత ఇతర సభ్యులుగా షరీఫ్, బాబా, సత్యనారాయణ, సుధాకర్, బాబుఖాన్, శ్రీలత, వరలక్ష్మి ,యస్ సుధాకర్ రావు, మోదుగు రవీంద్ర, అజయ్, జానీ తదితరులను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా కమిటీకి నూతన మండల కమిటీ కొన్ని సూచనలు చేయడం జరిగింది. ప్రోహిబేషన్ డిక్లరేషన్ గురించి,జీ.పీ.ఓ.లకు ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా, గతంలో మాదిరి హెల్త్ కార్డులు విషయమై చర్చించాలని, సర్వీస్ మరియు రికార్డు అసిస్టెంట్ స్కేలు గల జీ.పీ.ఓ.ల విషయమై చర్చించాలని,జీపీవో ల పలు సమస్య లను పరిగణలోకి తీసుకొని, రానున్న రోజుల్లో జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులుతో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

# స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



మధిర,డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి)మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి,అబ్రహం మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి ఒక రత్నమని మన దేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల పాలిట దేవుడని కొనియాడారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అని ఈ రోజున రాజ్యాంగ ప్రతి ఫలాలు ప్రతివారికి అందుతున్నాయని వారి ఆశయాలు, ఆదర్శాలు భారతదేశ ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు,పల్ల పోతుల ప్రసాద్,రావూరి రాము,దేవి శెట్టి రంగారావు,భాస్కర రెడ్డి,గందూర్ రాంబాబు, శాఖమూడి బ్రహ్మయ్య, శీలం శ్రీనివాసరెడ్డి, మాచర్ల శ్రీనివాసరావు, బజాజ్ సాంబిరెడ్డి,వందనపు శ్రీనివాసరావు,నరేందర్, కొత్తూరు నరసింహరావు, శ్రీనివాసచారి, వరుణ్,గాలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి స్ఫూర్తితో విద్యా ప్రేరణ సత్యమేవ జయతే ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



వు దయం, డిసెంబర్6 (బెల్లంపల్లి ప్రతినిధి )విద్యార్థినుల్లో దేశభక్తి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో సత్యమేవ జయతే ఫౌండేషన్, ఆధ్వర్యంలో శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సత్యమేవ జయతే ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆశం అశోక్, ప్రధాన వక్తగా జనగామ వేణుగోపాల్ పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల కు జీవితం పట్ల సరైన దృక్పథం పాఠశాల లో మరియు జీవితం లో పరీక్షలను ఎదుర్కోవలసిన తీరు వ్యక్తిత్వ వికాసం లో ఉన్నతి మరియు స్థిరత్వం సాధించడానికి మార్గ నిర్దేశం చేశారు సత్యం ధర్మం కృషి విజయానికి మూలమని, విద్యార్థులు నిజాయితీ, కృషి మార్గంలో నడిస్తేనే భారత భవిష్యత్తు బలపడుతుందని, పుస్తకాల కతీతంగా ఆలోచించే విద్యార్థినులే దేశ భవిష్యత్తు నిర్ణయిస్తారు. విద్య కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసానికి, సమాజానికి మార్గదర్శకులుగా ఎదగడానికి దోహదం చేస్తాయన్నారు. సేవాస్ఫూర్తి, దేశభక్తి పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఇంచార్జి రజిత ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో ను ప్రారంభించిన సీఐ రమేష్



మధిర, డిసెంబర్ 6, (వుదయం ప్రతినిధి) సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ఏఐ రోబోటిక్స్ ఎక్స్పో 2025 ను ఘనంగా ప్రారంభించిన మధిర సీఐ రమేష్. శనివారం ముఖ్య అతిథిగా హాజరై సిఐ రమేష్ రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎక్స్ ఫోను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐ రోబోటిక్స్ జీవితాన్ని సురక్షితంగా వేగంగా సౌకర్యవంతంగా మెరుగైన నాణ్యతతో మార్చుతున్న శక్తివంతమైన టెక్నాలజీని కొని ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్ మాట్లాడుతూ ఈ ఏఐ రోబోటిక్స్ ఆరోగ్య విద్యారంగంలో పారిశ్రామిక రంగంలో చాలామార్పులు తీసుకొస్తున్నాయని చెప్పడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్ బేబీ మాట్లాడుతూ ఏ రోబోటిక్స్ లో ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో రోబోటిక్స్ వల్ల వచ్చే మార్పులు గురించి చెప్పారు. అనంతరం విద్యార్థులచే తయారు చేయబడిన రోబో ద్వారా ముఖ్య అతిథులకు పుష్ప గుచ్ఛాన్ని అందజేయడం జరిగింది.డ్రోన్ల సహాయంతో పుష్పాలను చల్లటం జరిగింది.

## స్వర్ణకార యువజన వ్యాపార సంఘం ఆధ్వర్యంలో సాయి ఇశ్వర్ క నివాళి...



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మోసం చేసిందని ప్రాణత్యాగం చేసిన సోదరుడు సాయి ఈశ్వర్ చారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళుర్పించడం జరిగింది. తెలంగాణా ఉద్యమంలో మొట్ట మొదటి ఆత్మ బలి దానం చేసుకున్న అమరుడు శ్రీకాంత చారి అదే విదంగా ఇప్పుడు 42శాతం రిజర్వేషన్ కోసం సాయి ఇశ్వర్ చారి అసువులు బసి అమరుడు అయ్యాడని ఇకమీదట ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న ప్రజలకు అన్ని విధాలుగా మంచి జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం అధ్యక్షులు బెజ్జరపు పెద్దోళ్ల శ్రీనివాస్ యువజన సంఘం అధ్యక్షులు దురిశెట్టి కర్ణాకర్ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్ లోరాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మి నారాయణ మండలోజు రవిందర్ కార్యదర్శి తొగిటి రమేష్ నాయకులు ఇందూరి సత్యం ఇల్లెందుల కృష్ణమాచారి వెగ్యారపు వెంకటాద్రి బెజ్జారపు శ్రీనివాస్ శ్రీపాద చారి బెజ్జారపు రంజీత్ పబ్బోజిలవన్ సంఘంసభ్యులు పాల్గొన్నారు.

## వెస్ట్ పిక్కర్స్ ను నమస్తే పథకం ద్వారా గుర్తింపు కు సర్వే



గజ్వేల్, డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి)దేశవ్యాప్తంగా వెస్ట్ పిక్కర్స్ ను నమస్తే పథకం ద్వారా గుర్తింపుకు కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యా మంత్రి త్వ శాఖ అధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నారు.అందులో బాగాంగా తెలంగాణ రాష్ట్రం లో మున్సిపల్ శాఖ,దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సంస్థలు సర్వే నిర్వహిస్యున్నాయి. శనివారం గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం లో ప్రారంభ సమావేశం జరిగినది. గజ్వేల్ మున్సిపల్ పరిధలో వెస్ట్ పిక్కర్స్, వహెయిర్ పిక్కర్స్, పాత ఇనుప సామను,పెపర్ లు కొనుగోలు చేస్తు ఉపాధి పొందుతున్న అసంఘటిత కార్మికులను నమస్తే పథకం దగవారా గుర్తించి యాప్ లో వివరాలను పొందుపరుస్తున్నామని డిబిఆర్సి సమన్వయ కర్త జాన్ మైఖేల్ తెలిపారు. ఈ పథకం ద్వారా గుర్తించిన కార్మికుల కు భవిష్యత్తు లో ఆరోగ్య భీమా,వారి పిల్లల ఉన్నత చదువులకు స్కాలర్షిప్ లు అందే అవకాశం వుందన్నారు.మా వాలింటర్లు కార్మికుల పని ప్రదేశంలో, ఇంటివద్ద సర్వే చెస్తామని సర్వే ను సద్వినియోగం చెసుకొవాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,డిబిఅర్సి సమన్వయ కర్త హెమ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు, వెస్ట్ పిక్కర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బీసీ యువజన సంఘు రాష్ట్ర నాయకులు

కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కార్గిల్ చౌక్ వద్ద సాయి ఈశ్వర్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 42శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అతిక్రమణలతో ఇచ్చిన హామీకి విరుద్ధంగా వ్యవహరించడంతో బాధతో సాయి ఈశ్వర్ చారి ఆత్మాహుతి చేసుకోవడం ఎంతో దురదృష్టకరమని అన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు



నారాయణపేట టౌన్ డిసెంబర్ 6(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు డిసెంబర్ 18 వరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు.అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని ఆమె సూచించారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పనిచేయాలి



గద్వాల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి)గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు జోనల్ అధికారులు ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రమేష్ బాబు, డిపిఓ శ్రీకాంత్ అన్నారు. శనివారం గద్వాల ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో గ్రామపంచాయతీ మూడు విడతల ఎన్నికల్లో విధులు నిర్వహించే జోనల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి, డిపిఓ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు ఒక రోజు ముందుగానే ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులకు వారు విధులు నిర్వహించే ఆయా పోలింగ్ కేంద్రాల రూట్ ప్రకారం జోనల్ అధికారులు సహకరించాల్సి ఉంటుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో పోలింగ్ నిర్వహణకు మొత్తం 87 మంది జోనల్ అధికారులకు రూట్ల ప్రకారం బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. పోలింగ్ సందర్భంగా ఎక్కడైనా ఏమైనా సమస్యలు వస్తే , సామాగ్రి కొరత ఉంటే అక్కడి సిబ్బందికి జోనల్ అధికారులు సహకరించాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి, పోలింగ్ సామాగ్రిని రిసెప్షన్ కేంద్రంలో అప్పగించేంత వరకు ఆయా రూట్ల వారీగా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. జోనల్ అధికారులు ప్రశాంత వాతావరణంలో జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు రిటర్నింగ్, ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామ పంచయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన – జిల్లా కలెక్టర్



సిద్దిపేట, 06 డిసెంబర్ (వుదయం ప్రతినిధి)జిల్లాలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల మండలాలలో శనివారం పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన దౌలతాబాద్ మండలంలో 5 గ్రామాలు, రాయపోల్ మండలంలో 3 గ్రామాల పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దౌలతాబాద్ మండలం లో 5 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు 1.దొమ్మాట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,2.సూరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,3. దౌలతాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, 4. ఇందుప్రియాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,5. తిరుమలాపూర్ గ్రామల్లోని ప్రాథమిక పాఠశాల మరియు రాయపోల్ మండలంలోని 3 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు 1.రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2. అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 3. మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని తెలిపారు. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. ఆయా అంగన్వాడి సెంటర్, పాఠశాలలోని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలతో తెలుగు పద్యాలు పలికించారు. బాగా చదువుకోవాలని టిచర్ చెప్పినట్లు వినాలని పిల్లకు సూచించారు.

# 60 ఏళ్ల గుండె రోగికి మినిమల్లీ ఇన్వేసివ్ బైపాస్ శస్త్రచికిత్స విజయవంతం

## యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ వైద్య బృందం మరో ఘనత




సిద్దిపేట, డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి) సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో 60 ఏళ్ల గుండె రోగి సింగిరెడ్డి నరసింహ రెడ్డికి మినిమల్లీ ఇన్వేసివ్ పద్ధతిలో గుండె బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. యశోద హాస్పిటల్ సివిటిఎస్ సర్జన్ మరియు కార్డియాలజిస్ట్ డాక్టర్ విశాల్ ఖానాటే నేతృత్వంలో వైద్య బృందం ఈ శస్త్రచికిత్సను పూర్తి చేసింది. తేలికపాటి గుండెపోటు వచ్చిన అనంతరం రోగి సిద్దిపేటలోని ఒక ఆసుపత్రిలో యాంజియోగ్రఫీ పరీక్ష చేయించుకోగా, గుండె రక్తనాళాల్లో అడ్డంకులు ఉన్నట్లు గుర్తించారు. బైపాస్ శస్త్రచికిత్స అవసరమని సూచించడంతో, రోగి బంధువు భాస్కర్ రెడ్డి సలహాతో అతన్ని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌కు తరలించారు. రోగికి మినిమల్లీ ఇన్వేసివ్ హార్ట్ సర్జరీ విధానం గురించి పూర్తి వివరాలు అందించిన తర్వాత, కేవలం రెండు నుండి మూడు చిన్న కోతలతో ఈ ఆధునిక శస్త్రచికిత్సను డాక్టర్ విశాల్ ఖానాటే విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో పెద్ద కోతలు లేకపోవడంతో రోగికి తక్కువ నొప్పి, ఇన్ఫెక్షన్ అవకాశం తగ్గడం, గాయం త్వరగా నయం కావడం, కోలుకునే వేగం అధికంగా ఉండడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నట్లు వైద్యులు వివరించారు. సాధారణంగా నాలుగు నుండి ఐదు రోజుల్లోనే రోగిని డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ ఆధునిక శస్త్రచికిత్స ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో యశోద హాస్పిటల్ స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించింది. మినిమల్లీ ఇన్వేసివ్ గుండె శస్త్రచికిత్స ఓపెన్ హార్ట్ సర్జరీకి సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని, చిన్న కోతల ద్వారానే గుండె శస్త్రచికిత్సలు నిర్వహించగలిగే అత్యాధునిక వైద్య సాంకేతికతగా ఇది అభివర్ణించారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సేవల గురించి మరిన్ని వివరాల కోసం రాజిరెడ్డి (9154975848) లేదా వెంకటేశ్వర్ రెడ్డి (9063126571)ను సంప్రదించవచ్చని హాస్పిటల్ ప్రతినిధులు సూచించారు.